# ఆశాపాశం

—చంద్ర మౌళి




అమ్మాయి మెడ చూశారా! బోసిపోయి
ఎలా ఉందో! పెళ్ళిలో పెట్టిన రెండు
లు చంద్రహారం కాదుకదా; కనీసం మంగళ
త్రం గొలుసైనా లేదు! పసుపుతాడు కట్టు
ది! అవేవో పూసలు ఆదీ నా— కాళ్ళకు
ట్టిలు లేనేలేవు! ఆ చేతులు చూడండి— వట్టి
ట్టిగాజులు — నేను మొదటి నుంచీ చెబు
నే ఉన్నాను—ఈ ముదనష్టపు సంబంధం

వద్దండీ బాబూ అని. బోలెడంత చదువుకున్నాడని దాని మెడలు వంచి చేశారీ పెళ్ళి! వెనక చూసుకుంటే గుప్పెడు పొలం లేదు! నాదంటూ కనీసం ఒక గుడిసైనా లేదు.'' సీతారామమ్మ మొగుడి చెవులో

గుసగుసలాడింది. ఒక సారి చూపు పైకి మరల్చి ఆమె వంక చూచి తల తాటించి మళ్ళీ చూపు స్ట్రెయిటెన్ చేశారు వెంకట్రామయ్యగారు.

అల్లుడు చంద్రశేఖర్ అత్తగారు తెచ్చిన ఆవ కాయ జాడీని జాగ్రత్తగా చేరవేయమని లైసెన్సు కూలీకి నచ్చ చెబుతూ వాడు దారి తప్పిపోకుండా వాడి అడుగుజాడల్లో నడుస్తున్నాడు. ఏడాదిగా అయిన వాళ్ళ నెవరినీ చూడని అమ్మలు—తల్లి దగ్గరినుంచీ కార్డు రాగానే సుయానాసంగా కుతుబ్

ిర్ ఎక్కి దిగినట్లు ఫీలయింది! అప్పటినుంచీ
టిసారి నెల తప్పిన నెలత లెక్కపెట్టినట్లు
బూ, రోజులూ లెక్కబెడుతూనే ఉంది! అమ్మ
్లోంచి దిగటమేమిటి — తనని తనివితీరా
ంచుకోవడమేమిటి !
అయ్యో! నా తల్లే. గుమ్మడిపండు లాగే ఉండే
ఇలా నేరేడు పండులా అయినావేమే, తల్లీ''—
కళ్ళు వత్తుకోవటమేమిటి.
ావగర్వితంగా ఆయన వంక చూడట
టి — అది నవ ఢిల్లీ ధూమ శకట నిలయం
ఇంకేదో అయి ఉంటే ఫ్లాట్‌ఫారం ప్లాట్
ఆమె సానుభూతి పరులతో నిండిపోయి ఉండేది.
మాటలతీరూ, చేసిన హంగామా చూచి
కి కొద్దిగా చిరాకనిపించినా, తనదంటూ ఒక
రం ఏర్పడ్డాక ఇలా తనవాళ్ళంటూ అందునా
తి గారి తల్లీ, తండ్రీ రావటం అనే ఆ పూర్వ
టన వల్ల తనలోని చిరాకుని ఏదో రియాక్షన్
పైకి చిరునవ్వుగా వెళ్ళగక్కాడు.
'పెళ్ళప్పుడే గుసగుసలు పోయా రందరూ పీక
అప్పుల్లో ఉన్నారని! నా మాట జారనిచ్చారా?''
ాక్సీకోసం పోయిన చంద్రశేఖర్ తిరిగి రావ
ో సంభాషణ ఆపేసిం దావిడ.
ేసవికాలం కావటాన ఎండ ఉధృతంగా ఉంది.
మధ్య వెచ్చటి వడగాల్పులు కొడుతున్నై.
్జీ పదే పదే పెదాలు తడుపుకుంటూ టాక్సీ
ుతున్నాడు. ముందు సీట్లో కూర్చున్న శేఖర్
తో ఏదో అంటున్నాడు. తీసిన అద్దంలోంచి
దుమారం మాటిమాటికీ రామమ్మ గారిని
ర్శిస్తున్నది.
ధూ! ధూ! ఇదెక్కడి వద, బాబూ!''
సుక్కుంది, తన స్థూలకాయం ఒక పక్కనుంచి
పక్కకు చేరవేస్తూ రామమ్మ.
ామె అల్లిన ఆలోచనల వలలోంచి బయట
క పోతున్నాడు వెంకట్రామయ్యగారు. నిజంగా
కూతురి నగలన్నీ చంద్రశేఖరం కరిగించివేశా
ొన్న అనుమానం చలికాలపు మంచులా తనని
ియ సాగింది. కట్నం కింద పదివేల రూపాయలు
కుడుముల్లా చదివించాడే! అవి చాలక పెళ్ళాం
ి మీది నగలు కూడా హరించాడన్న మాట!
ుకున్నాడు ఎందుకు? ఈ మాత్రం ఇంత
ం లేకపోయాక! తాము బాధపడతా మన్నా
లేదు కాబోలు! పైకి చూడబోతే ఎంతో
ుదస్తుడిలా, ముంగిలా ఎలా ఉన్నాడో!
ుర్వ్యసనా లున్నాయో, ఏం గొడవో? లక్షాధి
ల సంబంధం, కొత్తపేట కరణం గారి సంబంధం
ముందుకు వస్తే కాదని — అయినవాళ్ళందరి
ి వినకుండా పెద్ద చదువులు చదివాడని ఇతడినే
చేశాడు తను!
ఆలోచనలతో మునిగిపోయి ఉన్న మామగారి
వింతగా చూచాడు శేఖరం. అతను ఆయన
అలా చూడటంతో మళ్ళీ ఈ లోకంలోకి
పడ్డాడు వెంకట్రామయ్యగారు.
'ఇక్కడ కూడా ఇంత ఎండ లేమిటోయ్, శేఖరం!''
డు వెంకట్రామయ్యగారు ఏదో మాట్లాడాలని.

''ఎండ లిప్పుడిప్పుడే మొదలైనై. ఇంకో నెల రోజులు పోతే రాత్రి ఎనిమిదైనా సూర్యుడు కనిపిస్తూనే ఉంటాడు'' అన్నాడు శేఖరం కర్చీఫుతో తుడుచుకుంటూ.

టాక్సీ వచ్చి ఇంటి ముందు ఆగింది. శేఖరం పర్సు తీయబోతుంటే ఆపుచేసి టాక్సీ వాడికి డబ్బు లిచ్చాడు వెంకట్రామయ్యగారు. వాడంటున్న హిందీ మాట లాయన కర్థం కాలేదు. శేఖరం కలుగ చేసుకుని లెక్క సరిచేశాడు.

సర్దార్జీ డిక్కీ తెరచి సామానంతా అక్కడే పడేశాడు. ఒక్కొక్క సామానూ చంద్రశేఖర్ ఇంట్లోకి జేరవేస్తూంటే, ''ఇంట్లో పెట్టడా ఏమిటి?'' అన్నది సీతారామమ్మ ఆశ్చర్యంగా.

''ఇక్కడవా ళ్ళింతే నమ్మా!'' అన్నది అమ్మాయి, మామిడి పళ్ళ బుట్ట అతి ప్రయత్నం మీద ఇంట్లోకి జేరవేస్తూ. ''అలా చూస్తా రేమిటండీ, అమ్మాయి సామాను లోపల పెడుతూంటేనా?''
రాగం తీసింది రామమ్మగారు.

వెంకట్రామయ్యగారు అల్లుడికి సాయంగా పోయాడు. ఎప్పుడు ఇంత లేసి దూరాలు ప్రయాణం చేయలేదేమో— ఆయన ముఖం వాడిపోయింది! ఎలాగో ఆలాగ మామా, అల్లుడూ కలిసి సామాను ఇంట్లోకి సాయం పట్టారు.

స్నానాలుచేసి నాలుగు మెతుకులు కొరికి ముందు గదిలో నడుం వాల్చారు వెంకట్రామయ్య. తల్లీ, కూతుళ్ళు పడక గదిలో ఏవో గుసగుసలు పోతున్నారు. ఏమి చేయాలో తోచక శేఖరం పడక కుర్చీలో పడుకుని ఆవలిస్తున్నాడు. అత్తగారూ, మామగారూ వస్తున్నారని ఒక రోజు సెలవు పెట్టాడు. ముందు గదంతా సామానులతో నిండిపోయింది. అక్కడికీ కొంతసామాను డైనింగ్ టేబిలు కిందకు నెట్టాడు. సిగరెట్లు తాగే అలవాటున్నా, మామగా రేమను కుంటాడేమోనని పళ్ళ బిగువున ఆపుకున్నాడు. పైన ఫాను తిరుగుతున్నది కాని, గాలి వెచ్చగా కొలిమి లోంచి వచ్చే గాలిలా ఉంది!

వంటింట్లో గాజుల చప్పుడవుతున్నది. బద్ధకంగా లేచి వెళ్ళాడు లోపలికి. అమ్మాయి వంటింట్లో ఏవో సర్దుతున్నది. ఆమెతో మాట్లాడాలని కోరికే ఇన్నాళ్ళూ లేని ఏవో లక్ష్మణ రేఖలు తన ముందు పరుచుకున్నాయి.

''అత న్నడిగారా?'' ఆరా తీసింది సీతారామమ్మ గారు—రాత్రి భోజనా లయి కూతురూ అల్లుడూ వాళ్ళ గదిలోకి వెళ్ళాక.

''వచ్చిన రోజే గొడవ పడటం ఏం బాగుంటుందే? అడుగుతాలే ...''

''అదుగో ఆ నాన్పుడే వద్దు!'' ఇది వంకాయల పాడు కాదన్న సంగతి జ్ఞాపకం లేదావిడకు. కొందరిలో న్యూఢిల్లీ వెళ్ళినా న్యూయార్కు వెళ్ళినా మార్పుండదు!

''నా పెళ్ళాం నగలు నా ఇష్టం వచ్చినట్లు నేను చేసుకుంటానంటే — ఏం చేసేట్లు?'' ధర్మ సందేహం వెళ్ళబుచ్చాడు.

''ఆఁ. ఆయనగారి అబ్బ సొమ్మా! మా అమ్మ చచ్చేక్కడుందో — పది కాసుల బంగారం ముడుపు కట్టి ఇచ్చింది నాకు. మీరుమటుకు తక్కువ! ఇంకోతీ ఇంకోతీ అయితే కరిగించి పారేసేవారు! నే నెరుగ నేమిటి తమాషా.''

''అవును ఎందుకెరగవు — ఎందుకెరగవు — నేనుమటు కెరగనా — ఇన్నాళ్ళ మన సంసారపు సంబడం.''

''అనండి! అనండి! నోటికొచ్చినట్లు అనండి. మీ రడక్కపోతే నేనే అడిగేస్తాను.''

''ఆ పనిమటుకు చేయకు. అతను కోపంతో ఏ అఘాయిత్యమైనా చేసేను! వెళ్ళేలోపల నేను ఆరా తీస్తాగా. ఇలాంటి విషయాల్లో లౌక్యంగా పని సాగించాలి. అమ్మాయితోకూడ అనబోకు'' అన్నారు వెంకట్రామయ్యగారు.

అప్పటికి సీతారామమ్మగారు శాంతించినట్లే కని

## వర్తుల గతి

రాత్రిని చంపి పుట్టిన
సూర్యుడు సైతం
సాయంత్రానికి శవమై
పడమట శ్మశానంలో
సమాధి అవుతూనే ఉన్నాడు.
చంపడం పుట్టడం కన్నా
సులభం.
పోగొట్టుకున్న జీవితం
దొరకడం దుర్లభం.
అయితేనేం? సూర్యుడు
ప్రతి ఉదయం
తూర్పు ఒడిలో పుడుతూనే ఉన్నాడు.

తలలు తెగిన చుక్కలు
దిక్కుల్లోకి రాలుతూనే ఉన్నాయి.
వెలుతురు చితిలో
చీకటి అగ్నిపాతలం
అవుతూనే ఉంది.
పగలూ—రేయీ
క్రమం తప్పని
నీ — నా భ్రమలో
భ్రమిస్తూనే ఉన్నాయి.
ప్రకృతిది వర్తుల గతి
ప్రవాహానవడకు.
ఆద్యంతాలు విడని
చిక్కు ముళ్ళు.

**- టి. చంద్రశేఖర రెడ్డి**

పించింది.

"ఇల్లుమటుకు చాలా సౌకర్యంగా ఉందిచూచారా? పాకీదొడ్లు చూడండి ఎంత ముచ్చటగా ఉన్నాయో? నాలాటి కీళ్ళ వాతం దానికి హాయిగా — దొరల దేశంలోలా — ఆ ఆ! వంటిల్లు మటుకు వంటిల్లు పాలరాతి కట్టడంలా ఎలా ఉందో."

"నీ కూతురు సుఖపడుతుందిగా — నేనేదో దాన్ని రాచి రంపాన పెట్టేవాడి కిచ్చానని సాధిస్తున్నావుగా" అన్నాడు వెంకట్రామయ్యగారు.

● ● ●

"నిన్ను బాగా చూస్తున్నాడా అమ్మా?" కూతురి పొట్టమీద చెయ్యి వేస్తూ అన్నది సీతారామమ్మ.

అమ్మలు సిగ్గుపడుతూ, "బాగానే చూస్తున్నాడ్లేవే?" అన్నది.

"ఏదీ— ఏమైనా?" అంటూ నసిగింది సీతారామమ్మ.

"ఏమీలేదు" అని కిలకిలా నవ్వింది అమ్మలు.

"అదేమిటే—ఏమైనా ముందూ మాకులుగాని వేసుకుంటున్నారా?" అమ్మలు కళ్ళలోకి చూస్తూ ఆరా అడిగింది రామమ్మగారు. అమ్మలు నవ్వి వూరుకుంది.

"అన్యోన్యంగా ఉంటున్నాడు గదా? ఏమీ కొరవ చేయడం లేదుగా?" రామమ్మగారు మనసులోని ఆత్రత వెళ్ళగక్కింది.

"లేదు లేవే" అంటూ ఆమె వడిలో తలదాచుకుంది చిన్నప్పటి మాదిరిగా అమ్మలు.

రెండు రోజులు హరిద్వారం, ఒక రోజు ఆగ్రా తిరిగాక — ఆదివారం అల్లుడూ కూతురితో కలిసి వూరుచూసి వచ్చారు వెంకట్రామయ్యగారూ సీతారామమ్మగారూ.

ప్రయాణం దగ్గిర పడుతున్నకొద్దీ రామమ్మ ఒత్తిడి ఎక్కువైంది. వెంకట్రామయ్యగారు తెగించలేక పోతున్నాడు. ఎలా అడగటం? ఏమని అడగటం? పైకి చూస్తే మనిషి అలాంటి వాడిలా కనిపించటం లేదు. ఏమో! ఏ పుట్టలో ఏ పాముందో? పైకి ముంగిలా ఉండి గొంతు కోసేవాళ్ళెంతమంది లేరు. దానికి తగ్గట్టు సీతారామమ్మగా రన్నట్లు, కళ్ళకు కనపడుతుంటే దాని బోసిమెడా, అదీనూ! తన జీవితంలో ఎన్నో వ్యవహారాలు సరిచేశాడు గాని, వెంకట్రామయ్యగారి కిదొక గడ్డు సమస్య అయింది. ఎంతలేదన్నా ఇప్పుడున్న ధరల్లో ముప్ఫై వేలన్నా చేస్తుంది బంగారం.

"మీ అమ్మగారూ, నాన్నగారు కులాసాటోయ్! వాళ్ళ దగ్గర నుంచి ఉత్తరా లొస్తున్నాయా!" అడిగాడు.

"ఆ! కులాసేనండీ! ఆరు నెలల క్రితం వచ్చి వెళ్ళారు కూడాను" అన్నాడు శేఖరం.

ఓహో వాళ్ళు వచ్చినప్పుడు ముడుపు కట్టి ఇచ్చాడు కాబోలు — అసలు విషయం ఎలా కదపాలి.

"మీ చెల్లెలికి సంబంధా లవీ చూస్తున్నారా?"

"చూశామండీ — ఇక్కడే ఒక ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నాడు — అందుకే వచ్చారు నాన్నా, అమ్మా."

"అలాగా!" అన్నాడు కాని పైకి — వెంకట్రా



—శివశంకరయ్య

మయ్య గారి పై ప్రాణాలు పైనే పోయినై. అసలే అంతంతమాత్రం ఆస్తి. ఆడపిల్ల పెళ్ళి కూడాను. ఇంకేం తన కూతురు సంసారం!

"ఇక్కడ బంగారం ధర ఎట్లా ఉందోయ్?" నగలు అమ్మితే ధర తెలిసి ఉంటుంది కదా అని అడిగాడు వెంకట్రామయ్యగారు.

"ఆకాశాన్ని చీల్చుకు పోతున్నది- ఏంకొంటారా?"

"అసలు ..."

"ఈ బంగారప్పిచ్చి ఎప్పుడు ఎవరు ఎలా అంటించారోగాని మన ఆడవాళ్ళకి వదలలే దనుకోండి."

అదుగో మెల్లమెల్లగా బయటబడుతున్నాడు. బంగారం కరిగించి వేసి రామమ్మ చెప్పినట్లు తండ్రికి పెద్ద నోట్లు చదివించి ఉంటాడు. అందుకనే ఈ వేదాంత మంతానూ—

"కొన్నా, పెట్టుకునే యోగం కూడా లేదీ ఊర్లో. మొన్న పది రోజుల నాడు నా స్నేహితుడి భార్య బజారున పోతుంటే పట్టపగలు చెవులు తెంపి దుద్దులు తీసుకు వెళ్ళిపోయారు దొంగలు. ప్రపంచంలోని అనర్థాలన్నింటికీ బంగారం కదుటండీ కారణం? అసలీ బంగారం మీద మమకారం మనం వదులుకోవాలి."

అల్లుడి లౌక్యానికి విస్తుపోయాడు వెంకట్రామయ్య. ఎంత ఇదిగా కప్పదాటేస్తున్నాడు. ఇక వూరుకో కూడదు. ఇంతవరకూ ఏమిటో ఏమిటో అనుకున్నాడు. సీతారామమ్మ చెప్పింది అక్షరాలా నిజమే. మెత్తగా ఉంటే మొత్తబుద్ధి అయిందిట! తరతరాలుగా ఇలవేల్పుగా, అందించుకుంటూ వస్తున్న బంగారాన్నే — లక్ష్మీదేవినే ఈసడిస్తున్నాడు. అడిగేయాలి. ఇక తాత్సారం చేయకూడదు. ఇంకా నయం. ఈ ఎండల్లో ఈ ప్రయాణం పెట్టుకున్నా. ఇక్కడికి రావటంతో అసలు సంగతి తెలిసింది. లేకపోతే మొత్తం కరిగించి వేశాడో లేక—

ఇక రేపే ప్రయాణమాయె! అసలు సంగతి తేల్చి మరీ వెళ్ళాలి? తేపతేపకూ రావటానికి దగ్గిరా దాపా!

"బంగారం నగలుంటే ప్రాణానికే మోసంగా ఉందండి. అందుకని ..."

"అందుకని అమ్మి మీ చెల్లెలు పెళ్ళి చేద్దామనుకుంటున్నావా?" ఉండబట్టలేక కక్కేశాడు వెంకట్రామయ్యగారు.

"నాట్ ఎ బాడ్ ఐడియా" అని చిరునవ్వు నవ్వాడు శేఖర్.

వెంకట్రామయ్య కోపంతో వణికిపోతున్నాడు కానీ, నోట మాట రాలేదు.

"తరతరాలుగా ఆ బంగారాన్ని లక్ష్మీదేవిలా కాపాడుతూ వస్తున్నారు మన పెద్దలు. ఇలాచేస్తావని అనుకుంటే ..."

"ఇప్పుడు చెప్పానుగా! పోనీ — ఇప్పటి మార్కెట్ ధరకి మీరే కొనుక్కుని మీ ఇనప్పెట్టెలో పెట్టుకోండి. ఏ నక్సలైట్లో మీకు ఇంటర్వ్యూ ఇచ్చేదాకా."

వెంకట్రామయ్యగారు శేఖర్ ముఖం వంక చూడలేక పోతున్నాడు. ఏం మాట్లాడాలో తోచక తబ్బిబ్బవుతున్నాడు.

డ్రాయింగు రూంలోని మాటల అలజడి వింటూనే రామమ్మగారూ, అమ్మలూ రానే వచ్చారు.

"విన్నావా! నీ కూతురి నగలు నన్ను కొనుక్కోమంటున్నాడు నీ అల్లుడు."

"అదేమిటండీ! ఆడ పిల్ల కిచ్చిన నగలు మనం కొనుక్కోవట మేమిటి?"

"ఇదుగో అత్తగారూ! మీ అమ్మాయినైతే ఏదోవిధంగా భరించగలనుకానీ, ఆవిడగారి బంగారాన్ని భరించటంమటుకు కష్టం. ధరలు మండిపోతున్నాయి. ఆవిడ అమ్ముకుంటానంది... కావాలంటే మీరు కొనుక్కోండి లేకపోతే—"

"ఎవరికైనా అమ్ముతావ్? అంతేనా?"

"అంతేనో! ఇంకేమైనానో? మీరు కొనుక్కుంటారా అక్కర్లేదా?" అన్నాడు శేఖర్.

అల్లుడు ఇంత నిక్కచ్చిగా మాట్లాడతాడని అనుకోని రామమ్మగారి నోట్లో వెలక్కాయ పడింది.

"అది కాదబ్బాయి..."

"తొందరేంలేదు—ఇంటికి వెళ్ళి ఆలోచించుకు రాయండి— మీ అమ్మాయినీ, నగలనీ పంపిస్తాను. నాకు చాలా డబ్బు అవసరముంది. ఐదు వేలు డబ్బిచ్చి నగలు తీసుకోండి." తను చెప్పదలుచుకున్నదయిపోయినట్లు బెడ్‌రూంలోకి వెళ్ళిపోయాడు శేఖర్.

యుద్ధం హఠాత్తుగా ఆగిపోయినట్లుంది వాతావరణం. సీతారామమ్మగారి ముఖం వెంకట్రామయ్యగారూ, ఇద్దరి ముఖాలు అమ్మలూ చూస్తూ ఒక క్షణం నిల్చున్నారు. అమ్మలు ఏదైనా అంటే బాగుండు నని తల్లీ తండ్రీ ఎదురు చూచారు. కాని అమ్మలు అసలీ విషయంలో తన కేవిధమైన సంబంధం లేనట్లు ఉండిపోయింది.

ఆ పూటంతా తపోవనంలోని నిర్లిప్తత నిండిపోయింది. తెల్లవారుజామునే లేచి అన్ని ఏర్పాట్లు చేసింది అమ్మలు. టాక్సీవాడు సరిగ్గా టైముకు వచ్చాడు. సామాన్లన్నీ చకాచకా ఎక్కేసినై. టాక్సీ కదిలింది. ఎ. పి. ఎక్స్‌ప్రెస్ జండా ఎగిరింది. గార్డు విజిలు వేశాడు. అమ్మలు ఆనవాయితీగా పమిట కొంగుతో కళ్ళొత్తుకుంది. సీతారామమ్మగారు వెంకట్రామయ్యగారిని మెల్లిగా గిల్లింది.

"ఇదుగో శేఖరం! వీలు చూచుకుని వారం పది రోజుల్లో ఆ ఐదువేలు నేను పంపుతాను గాని, ఆ నగలూ గట్రా అమ్మబోకు. అవి మీ అత్తగారి రెండో ప్రాణం. అంతగా దొంగల భయమైతే బాంక్ లాకర్‌లో పెట్టించు" అన్నాడు.

రైలు కదిలింది...పరుగెత్తింది.

ఇంటికి వస్తూనే బంగమూతి పెట్టింది అమ్మలు.

"ఇదుగో అమ్మలూ! ఈ మూలయితే టి. వి. బాగుంటుంది కదూ" అన్నాడు గదిలో ఒక మూల చూపిస్తూ. ఆమె కళ్ళు మెరిసినై. *